# ఫ్యాషన్ కెరీర్‌కు చిరునామా...నిఫ్ట్!




**ఫ్యాషన్ రంగం మిలియన్ డాలర్ల పరిశ్రమగా మారుతోంది. ఫ్యాషన్ రంగంలో రాణించాలంటే.. సృజనాత్మకత తప్పని సరి. ఇంటర్ పూర్తికాగానే నిఫ్ట్‌లో చేరి ఫ్యాషన్ ప్రపంచంలో దూసుకుపోయేందుకు అవకాశాలు అపారం. కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో 1986లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) ఏర్పాటైంది. ఫ్యాషన్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ట్రైనింగ్‌లకు నిఫ్ట్ ఉమ్మడి వేదిక (కామన్ ప్లాట్‌ఫాం). ఫ్యాషన్ డిజైన్, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ రంగాల్లో వృత్తి నిపుణులను తయారు చేయడంలోప్రతిష్టాత్మక విద్యా సంస్థగా నిఫ్ట్ ఎదిగింది. ప్రపంచ ఫ్యాషన్ బిజినెస్ రంగంలో నాయకత్వ బాధ్యతలు స్వీకరించే లీడర్లను తయారుచేసే పనిలో నిఫ్ట్ నిమగ్నమైంది. దేశవ్యాప్తంగా నిఫ్ట్‌కు మొత్తం 15 క్యాంపస్‌లు ఉన్నాయి. ఢిల్లీ, బెంగళూరు, భోపాల్, చెన్నై, గాంధీనగర్, హైదరాబాద్, కంగ్రా, కన్నూరు, కోల్‌కతా, ముంబయి, పాట్నా, రాయ్‌బరేలి, షిల్లాంగ్, భువనేశ్వర్, జోధ్‌పూర్ (2010లో ప్రారంభమవుతుంది) క్యాంపస్‌ల ద్వారా కోర్సులను నిర్వహిస్తోంది. ఫ్యాషన్ రంగ నిపుణులను అందించడంలో ప్రమాణాలకు నిఫ్ట్ పెట్టింది పేరు!!**

**బోధనలో** నిఫ్ వృత్తి నైపుణ్యాలకు పెద్ద పీట వేస్తోంది. మార్కెట్ అవసరాలకు తగ్గట్లు సందర్భానుసారంగా, సహేతుకమైన బోధన ఇక్కడ ఉంటుంది. విద్యార్థిలో నేర్చుకోవాలనే ఆసక్తిని, ఉత్సుకతను రేకెత్తించేందుకు అనువైన వాతావరణాన్ని నిఫ్ట్ కలుగజేస్తుంది. బోధనలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ.. మార్కెట్‌లో పోటీని తట్టుకునే స్కిల్స్‌ను విద్యార్థికి నేర్పించడానికి ఈ ఫ్యాషన్ విద్యా సంస్థ అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. తాను నేర్చుకున్న పని, అవగాహన చేసుకున్న అంశాలకు సంబంధించి .. అధ్యాపకుల గైడెన్స్‌తోపాటు తోటి విద్యార్థుల ఫీడ్ బ్యాక్ కూడా లభించేట్లు నిఫ్ట్ చర్యలు తీసుకుంటుంది. ఇది విద్యార్థి తానెంతవరకు నేర్చుకున్నాడో ఒక అంచనాకు రావడానికి దోహదపడుతుంది. క్లాస్‌రూం టీచింగ్, వర్క్‌షాప్స్, అసైన్‌మెంట్స్, ఫీల్డ్ స్టడీస్, సెమినార్‌లు, ప్రజెంటేషన్‌ల ద్వారా విద్యార్థి స్కిల్స్‌కు పదునుపెడతారు. పరిశ్రమతో ఇంటరాక్షన్‌ను కూడా ఇక్కడ డవలప్ చేస్తారు. మొత్తంమ్మీద నిఫ్ట్ క్యాంపస్ విద్యార్థికి ఒకవిధమైన మేథోపర ఛాలెంజింగ్ వాతావరణాన్ని కల్పిస్తోంది. నేర్చుకోవడంలో ప్రేరణను అందిస్తోంది. సరికొత్త టెక్నాలజీ, ఐటీ టూల్స్‌ను, విజువల్స్‌ను వినియోగిస్తూ... ఇంటరాక్టివ్ మోడ్‌లో నిఫ్ట్ బోధన సాగుతోంది. అంతిమంగా కోర్సు పూర్తి చేసుకొని బయటకు వచ్చేనాటికి.. టెక్నికల్ స్కిల్స్, క్రియేటివ్ ఎక్స్‌పోజర్, కాన్సెప్ట్స్.. ఇలా ప్రతి అంశంలోనూ విద్యార్థి రాటు తేలేలా ఇక్కడ బోధన ఉంటుంది.

**మూల్యాంకనం:** నిఫ్ట్ మూల్యాంకన విధానం కూడా విద్యార్థి నాలెడ్జ్‌ని, నైపుణ్యాలను పెంపొందించుకునేలా... ప్రోత్సహిస్తుంది. విద్యార్థి సమర్థమైన, సృజనాత్మకత కలిగిన వృత్తి నిపుణుడిగా ఎదుగుతున్నాడా, లేదా.. అనేది చాలా సునిశితంగా పర్యవేక్షిస్తుంది. ఏడాది పొడవునా టాస్క్ బేస్డ్ అసైన్‌మెట్లు, ఇంటరాక్టివ్ ఇండస్ట్రీ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, రీసెర్చ్ సర్వేలు, రాతపరీక్షలు కొనసాగుతాయి. అధ్యాపకులు, పరిశ్రమకు చెందిన నిపుణులు నిరంతరం ఎండ్ సెమిస్టర్‌లు, గ్రాడ్యుయేషన్ ప్రాజెక్టులు, డిజైన్ కలెక్షన్, వైవావోస్‌ల ద్వారా విద్యార్థి నైపుణ్యాలను పరీక్షిస్తుంటారు. ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ ఇస్తూ.. స్కిల్స్‌కు పదునుపెడతారు.

**ఫ్యాకల్టీ:** అంతర్జాతీయంగా పేరొందిన ఫ్యాషన్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్‌లలో శిక్షణ పొందిన ఫ్యాకల్టీ నిఫ్ట్‌లో బోధిస్తారు. వీరికి సబ్జెక్ట్‌పై విస్తృత అవగాహనతో పాటు పరిశ్రమలో ప్రాక్టికల్ అనుభవం కూడా ఉంటుంది. నిఫ్ట్ ఫ్యాకల్టీ అంతా ఫ్యాషన్ రంగానికే అంకితమై.. పరిశ్రమతో ఇంటరాక్షన్ కొనసాగిస్తూ.. ఎప్పటికప్పుడు తమ స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటారు. సంబంధిత విభాగాల్లో రీసెర్చ్ చేస్తారు. విద్యార్థులు కూడా రియల్ లైఫ్ ప్రాజెక్టులపై ఫ్యాకల్టీతో, విదేశీ నిపుణులతో మాట్లాడుతూ.. తాజా అంతర్జాతీయ ట్రెండ్స్‌పై అవగాహన సాధించడంతో పాటు ఎంతో విలువైన అనుభవాన్ని, నాలెడ్జ్‌ని సొంతం చేసుకుంటారు.

**పూర్వ విద్యార్థులు:** నిఫ్ట్ పూర్వ విద్యార్థులు భారత్‌తోపాటు పలు దేశాల్లో ఫ్యాషన్ బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్ రంగాల్లో కీలకమైన స్థానాల్లో పనిచేస్తున్నారు. బ్రాండ్ మేనేజర్లు, క్వాలిటీ కంట్రోలర్స్, డిజైనర్స్, ఫ్యాషన్ బ్రాండ్ మేనేజర్లు, ఫ్యాషన్ కో ఆర్డినేటర్లు, ప్రొడక్షన్ మేనేజర్లు, మార్కెటింగ్ హెడ్స్‌గా పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ముఖ్యమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నిఫ్ట్ విద్యార్థులు ప్యారిస్, న్యూయార్క్‌ల్లో తమ డిజైన్ల ప్రదర్శనలు కూడా పెట్టారు. మీడియా, ఫిలిం రంగాల్లోనూ ఈ ఫ్యాషన్ విద్యాసంస్థ విద్యార్థులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. నిఫ్ట్ పూర్వ విద్యార్థులు తమ నాలెడ్జ్‌ని, స్కిల్స్‌ను మారుమూల ప్రాంతాలకు విస్తరించేందుకు కూడా కృషి చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌జీవోలతో కలిసి పనిచేస్తూ.. మోడ్రన్ డిజైన్ టెక్నాలజీని, హస్తకళలను ఒక దగ్గరకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ ఫ్యాషన్ మార్కెట్‌లో పట్టు సాధించేందుకు వీలుగా ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లు, సంస్థలతో నిఫ్ట్ అవగాహన ఒప్పందాలు చేసుకుంటోంది. బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ద ఆర్ట్స్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్, యూకే; డి మోంట్‌ఫర్ట్ యూనివర్సిటీ, యూకే; కెనడాలోని రేయర్సన్ యూనివర్సిటీ; ఆస్ట్రేలియాకు చెందిన రాయల్ మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, డొమస్ అకాడమీ, ఇటలీ; యూనివర్సిటీ ఆఫ్ ఫిల

డెల్ఫియా, యూఎస్ఏ; తదితర సంస్థలతో ఎంవోయూ (మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్) చేసుకుంది. తద్వారా తన విద్యార్థులు విదేశాల్లోని ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ సంస్థల్లో కూడా కొంతకాలం విద్యను అభ్యసించే వీలుంటుంది. నిఫ్ట్ విద్యార్థులు మాస్టర్ ప్రోగ్రాంలో 3,4 సెమిస్టర్ లలో; బ్యాచిలర్ ప్రోగ్రాంలో 6,7 సెమిస్టర్‌లలో విదేశీ ఇన్‌స్టిట్యూట్‌లలో చదువుకోవచ్చు. విదేశీ విద్యా సంస్థలతో అవగాహన ఒప్పందం ద్వారా అంతర్జాతీయ పోటీలు, సెమినార్లు, రీసెర్చ్ ఫోరం, ఎగ్జిబిషన్‌లలో పాల్గొనడానికి వీలవుతుంది. నిఫ్ట్ ఫ్యాకల్టీ అకడమిక్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్స్, అంతర్జాతీయ సెమినార్స్, ఎగ్జిబిషన్స్, కాన్ఫరెన్సులు, ట్రేడ్ షోలలో పాల్గొంటుంది. తద్వారా సొంతం చేసుకున్న నాలెడ్జ్‌ని, అనుభవాన్ని విద్యార్థులకు బోధిస్తుంది.

**కోర్సులు:** నిఫ్ట్‌లో బ్యాచిలర్స్, మాస్టర్స్ కోర్సులతో పాటు ఏడాది, ఆరునెలలు, మూడు నెలల సర్టిఫికెట్ ప్రోగ్రాంలు కూడా ఉన్నాయి.

### బ్యాచిలర్ ప్రోగ్రామ్స్:

- యాక్సెసరీ డిజైన్,
- ఫ్యాషన్ కమ్యూనికేషన్,
- ఫ్యాషన్ డిజైన్,
- నిట్‌వియర్ డిజైన్,
- లెదర్ డిజైన్
- టెక్స్‌టైల్ డిజైన్

**కాల వ్యవధి:** 4 ఏళ్లు

**అర్హత:** 10+2

బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (బి.ఎఫ్.టెక్) (అపెరల్ ప్రొడక్షన్)

**అర్హత:** 10+2(ఎంపీసీ)

**వెబ్‌సైట్ :** www.nift.ac.in

### మాస్టర్ ప్రోగ్రామ్స్:

- మాస్టర్ ఆఫ్ డిజైన్
- మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్
- మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ

**ఫౌండేషన్ ప్రోగ్రాం:** డిజైన్ అండ్ టెక్నాలజీలో నాలుగేళ్ల అన్ని బ్యాచిలర్ ప్రోగ్రామ్స్‌కు ఫౌండేషన్ కోర్సు కామన్. డిజైన్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన మౌలికాంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించేందుకు వీలుగా ఫౌండేషన్ ప్రోగ్రామ్‌ను రూపొందించారు. డిజైన్ అండ్ టెక్నాలజీ కోర్సుల్లో నేర్చుకోబోయేదానికి ఇది పునాది. ఆయా కోర్సుల కరిక్యులం, అకడమిక్ స్ట్రక్చర్‌ను ఫౌండేషన్ ప్రోగ్రామ్‌లోనే పరిచయం చేస్తారు. ఫ్యాషన్ పరిశ్రమలో తాజా సవాళ్లు, అవసరాలు, అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు.

## ఫ్యాషన్‌తో కెరీర్ అవకాశాలు

- ఫ్యాషన్ మీడియా
- డిజైనర్
- స్టోర్‌లో-స్టైలిస్ట్
- ఫ్యాషన్ రీటైలర్
- ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్
- ఫ్యాషన్ కమ్యూనికేషన్
- పర్సనల్ స్టైలిస్ట్/ సెలబ్రిటీ స్టైలిస్ట్
- బ్రాండెడ్ సంస్థలు తరచుగా డిజైనర్లను నియమించుకుంటుంటాయి. దీన్ని ప్రత్యామ్నాయ కెరీర్‌గానూ మలచుకోవచ్చు.

# ప్రవేశం ఇలా !

**అడ్మిషన్ దరఖాస్తులు:**

ప్రతి సంవత్సరం నవంబర్ మూడో వారం నుంచి జనవరి మొదటి వారం వరకూ...

**దరఖాస్తులకు చివరి తేదీ:**

జనవరి రెండో వారం..

**ప్రవేశ పరీక్ష:**

ఫిబ్రవరి మూడో వారం...

**ప్రవేశ పరీక్ష ఫలితాలు:**

ఏప్రిల్ మొదటి వారం...సిట్యుయేషన్ టెస్ట్/ జీడీ/ఇంటర్వ్యూ: ఏప్రిల్-మే..

**తుది ఫలితాలు:** మే..

**రిజర్వేషన్:**

ప్రతి కోర్సులోనూ ఎస్సీ లకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, ఓబీసీలకు 27 శాతం, పీహెచ్‌లకు 3 శాతం

సీట్లను రిజర్వ్ చేస్తారు.

**రాత పరీక్షలు:**

నిఫ్ట్ ఆఫర్ చేసే వివిధ కోర్సుల్లో ప్రవేశం కోరుకునే వారికి రాత పరీక్ష పేపర్లు కోర్సుల ఆధారంగా వేర్వేరుగా ఉండటం విశేషం. డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి జనరల్ ఎబిలిటీ టెస్ట్, క్రియేటివ్ ఎబిలిటీ టెస్ట్... అపరెల్ ప్రొడక్షన్ కోసం జనరల్ ఎబిలిటీ టెస్ట్, మేనేజీరియల్ ఎబిలిటీ టెస్ట్ నిర్వహిస్తారు.

పీజీ స్థాయిలో డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి క్రియేటివ్, జనరల్ ఎబిలిటీ పేపర్లు.. ఫ్యాషన్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులకు జనరల్, మేనేజీరియల్ ఎబిలిటీ పేపర్లలో పరీక్ష నిర్వహిస్తారు.

**జనరల్ ఎబిలిటీ టెస్ట్ :**

ఇందులో క్వాంటిటేటివ్ ఎబిలిటీ, కమ్యూనికేషన్ ఎబిలిటీ, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్, అనలిటికల్ ఎబిలిటీ, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ విభాగాలుంటాయి.

**క్రియేటివ్ ఎబిలిటీ టెస్ట్:** ఈ టెస్ట్ ద్వారా అభ్యర్థి నైపుణ్యాలను, పరిశీలనా జ్ఞానాన్ని, సృజనాత్మకతను, డిజైన్ ఎబిలిటీస్‌ను పరీక్షిస్తారు. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సిట్యుయేషన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటాయి.

**ఫీజులు:** ఒక్కో సెమిస్టర్‌కు ప్రస్తుత ట్యూషన్ ఫీ– రూ.40,000

సెక్యూరిటీ డిపాజిట్– రూ.5,000

అల్యూమ్నీ అసోసియేషన్ మెంబర్‌షిప్ ఫీ–రూ.2,500 లైబ్రరీ ఫీ– రూ.3,000 మెడిక్లయిమ్ అండ్ స్టూడెంట్ డెవలప్‌మెంట్ ఫీ– రూ.1,250 మొత్తం–రూ. 51,750

## ఫ్యాషన్ కోర్సులు.. కెరీర్ స్కోప్

### కోర్సు: ఫ్యాషన్ డిజైన్

**మొత్తం సీట్లు:** 330

**అర్హత:** 10+2

**కాల వ్యవధి:** నాలుగేళ్లు

**కెరీర్ స్కోప్:** నాలుగేళ్ల ఫ్యాషన్ డిజైన్ కోర్సును పూర్తిచేసిన అభ్యర్థులు డిజైనర్లు, ఫ్రీలాన్స్ డిజైన్ కన్సల్‌టెంట్లు, డిజైన్ మేనేజర్లు, స్టైలిస్టులు, ఎగ్జిబిషన్ అండ్ విజువల్ డిస్‌ప్లే ఎక్స్‌పర్ట్స్, ఫోర్‌కాస్టింగ్ అండ్ ఫ్యాషన్ ట్రెండ్స్ ఫోరమ్ ఆర్గనైజర్లు, కాస్ట్యూమ్ డిజైనర్లు, ఇలస్ట్రేటర్స్, ప్యాట్రన్ ఇంజనీర్లు అండ్ ఎంటర్ ప్రెన్యూర్లుగా స్థిరపడొచ్చు.

**కోర్సు నేచర్:** అంతర్జాతీయంగా వినియోగదారుల అవసరాలు తీర్చే దిశగా ప్రముఖ ఫ్యాషన్ నిపుణులతో కలిసి పనిచేసేలా కోర్సు రూపరేఖలుంటాయి. దేశంలోని ఫ్యాషన్ పరిశ్రమ అవసరాలకు తగినట్లు నడుచుకుంటూనే.. డిజైన్ రంగంలో అంతర్జాతీయ గుర్తింపు సాధించేలా ఫ్యాషన్ డిజైన్ కోర్సు ఉంటుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే.. అంతర్జాతీయ ఫ్యాషన్ శరీరానికి భారత ఆత్మ ఉండేట్లు కోర్సు నడుస్తుంది. సృజనాత్మకతకు పెద్దపీట వేయడం దీని మరో ప్రత్యేకత. ఎక్స్‌పోర్ట్ మార్కెట్ అవసరాలను గుర్తించ డంతో పాటు స్వదేశంలో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకునేట్లు కోర్సులో స్కిల్స్ నేర్పించడం జరుగుతుంది. రాబోయే అవసరాలను విద్యార్థులు ముందే గుర్తించేట్లు కోర్సు కాలంలోనే శిక్షణ ఇస్తారు. కోర్సులో భాగంగా ఇచ్చే శిక్షణ డిజైన్ కాన్సెప్, ప్యాట్రన్స్ తయారీలో ఎంతో దోహదపడుతుంది.

## కోర్సు : లెదర్ డిజైన్

**మొత్తం సీట్లు:** 60

**అర్హత:** 10+2

**కాలవ్యవధి:** నాలుగేళ్లు

**కెరీర్ స్కోప్:** నాలుగేళ్ల లెదర్ డిజైన్ కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు లెదర్ ఇండస్ట్రీలో విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ప్రొడక్ట్ డవలప్‌మెంట్, మర్చండైస్, మ్యానుఫాక్చరింగ్ క్వాలిటీ అస్యూరెన్స్, రిటైల్ తదితర విభాగాల్లో కెరీర్‌ను అద్భుతంగా మలచుకోవచ్చు. అంతేకాకుండా సొంతంగా తయారీ, లేదా ఎక్స్‌పోర్ట్, డొమెస్టిక్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకొని పారిశ్రామిక వేత్తగా ఎదగొచ్చు.

**కోర్సు నేచర్:** లెదర్ పరిశ్రమ అవసరాలను దృష్టిలో పెట్టుకొని లెదర్ డిజైన్ కోర్సును రూపొందించారు. ప్రత్యేక మార్కెట్‌లకు అవసరమైన డిజైన్ కాన్సెప్ట్స్‌పై ప్రధానంగా దృష్టిసారిస్తారు. క్షేత్ర పర్యటనలు, టాన్నరీ ట్రైనింగ్, ఇంటర్న్ షిప్స్... ఈ కోర్సులో అత్యంత కీలకం. మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ఉంటుంది. ప్రొడక్ట్ డవలప్‌మెంట్‌కు అవసరమైన మార్కెట్ రీసెర్చ్, మెటీరియల్ అండ్ టెక్నికల్ నాలెడ్జ్.. లెదర్‌లో భిన్న ప్రొడక్ట్స్‌కు భిన్నమైన మెటీరియల్‌ను వినియోగించడమెలాగో తెలుస్తుంది.

## కోర్సు: యాక్సెసరీ డిజైన్

**మొత్తం సీట్లు:** 270

**కాల వ్యవధి:** నాలుగేళ్లు

**అర్హత:** 10+2

**కెరీర్ స్కోప్:** కాస్ట్యూమ్ జువెలరీ, లెదర్ గూడ్స్, గిఫ్ట్‌వేర్, టేబుల్‌వేర్, ఫుట్‌వేర్, హ్యాండీ క్రాఫ్ట్స్ అండ్ లైఫ్‌స్టైల్ ప్రొడక్ట్స్ విభాగాల్లో ... డిజైనర్లు, బ్రాండ్ మేనేజర్లు, విజువల్ మర్చండైసర్స్, ప్రొడక్ట్ మేనేజర్స్ అండ్ ఎంట ర్‌ప్రెన్యూర్‌లుగా కెరీర్‌ను కొనసాగించవచ్చు.

**కోర్సు నేచర్:** ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ యాక్సెసరీ రంగంలో... డిజైన్ మెథడాలజీ, మెటీరియల్స్ అండ్ ప్రొడక్షన్ ప్రాసెస్, కంజ్యూమర్ బిహేవియర్, మార్కెట్ డైనమిక్ ట్రెండ్స్, ఫోర్‌కాస్ట్ ఇంటర్‌ప్రటేషన్స్, బిజినెస్ ప్రాక్టీసెస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలను కోర్సు కరిక్యులంలో భాగంగా బోధిస్తారు.

కాస్ట్యూమ్ జువెలరీ, లెదర్ గూడ్స్, ఫుట్‌వియర్, వాచెస్, గిఫ్ట్‌వేర్, టేబుల్‌వేర్, సిల్వర్ వేర్, క్రిస్టల్‌వేర్, ఆఫీస్ ఫర్నిచర్, హ్యాండీక్రాఫ్ట్స్, కంజ్యూమర్ ఇంటర్‌ఫేస్ డిజైన్, రిటైల్ ఎన్విరాన్‌మెంట్ డిజైన్... వంటి అన్ని యాక్సెసరీ లైఫ్‌స్టైల్ ప్రొడక్ట్స్‌కు సంబంధించి కోర్సులో భాగంగా చేర్చారు.

## కోర్సు: టెక్స్‌టైల్ డిజైన్

మొత్తం సీట్లు: 300

**కాలవ్యవధి:** నాలుగేళ్లు

**అర్హత:** 10+2

**కెరీర్ స్కోప్:** టెక్స్‌టైల్ డిజైన్ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు టెక్స్‌టైల్ మిల్లులు, ఎక్స్‌పోర్టు సంస్థల్లో విస్తృతమైన అవకాశాలుంటాయి. ఫ్యాషన్ డిజైనర్లు, ఫ్యాబ్రిక్ మేనేజర్లు కెరీర్‌ను తీర్చిదిద్దుకోవచ్చు. సొంతంగా బిజినెస్ ప్రారంభించి వ్యాపార వేత్తలుగా ఎదగొచ్చు.

**కోర్సు నేచర్:** బిజినెస్ ఫ్యాషన్ ప్రపంచంలో టెక్స్‌టైల్ డిజైన్ అత్యంత కీలకమైంది. రోజు రోజుకూ విస్తృత మవుతున్న ఎగుమతుల రంగంతో పాటు స్వదేశంలోనూ ఫ్యాషన్ ఇండస్ట్రీ విస్తరిస్తోంది. దాంతో టెక్స్‌టైల్ నిపుణులకు ఎక్కడా లేని డిమాండ్. దానికి తగ్గట్లు డిజైన్, డవలప్‌మెంట్‌ను దృష్టిలోపెట్టుకొని టెక్స్‌టైల్ డిజైన్ కోర్సుకు రూపకల్పన చేశారు.

## కోర్సు: నిట్‌వియర్ డిజైన్

**మొత్తం సీట్లు:** 180

**కాలవ్యవధి :** నాలుగేళ్లు

**అర్హత:** 10+2

**కెరీర్ స్కోప్:** ఎగుమతి, దిగుమతి సంస్థల్లో, రిటైల్ బ్రాండ్స్, డిజైనర్ లేబెల్స్, క్రాఫ్ట్ సెక్టార్‌లో... నిట్‌వియర్ డిజైనర్లుగా, ప్రొడక్ట్ డెవలపర్లుగా, మెర్కండైజర్‌లుగా, ఫ్యాషన్ రైటర్లుగా, మేనేజర్లు,స్టైలిస్టులుగా కెరీర్‌ను కొనసాగించవచ్చు.

**కోర్సు నేచర్:** డిజైన్, సంబంధిత టెక్నాలజీల అనుసంధానంతో నిట్ వియర్ డిజైన్ కోర్సును రూపొందించారు. గ్లోబల్, డొమెస్టిక్ మార్కెట్‌ల అవసరాల మేరకు సర్క్యులర్ నిట్టింగ్, ఫ్లాట్ బెడ్ నిట్టింగ్, హ్యాండ్ నిట్టింగ్‌లపై కోర్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. కోర్సులో భాగంగా ఫ్యాషన్ స్టడీస్, ఫ్యాషన్ ఆర్ట్ ఇలస్ట్రేషన్, ప్యాట్రన్ మేకింగ్, గ్రేడింగ్, గార్మెంట్ కన్‌స్ట్రక్షన్, సర్ఫేస్ టెక్నిక్స్, నిట్టింగ్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ నిట్టింగ్ టెక్నాలజీ, కంప్యూటరైజ్డ్ ఫ్లాట్ నిట్టింగ్, డిజైన్ ప్రాసెస్, ప్రొడక్ట్ డవలప్‌మెంట్, అపారెల్ ప్రొడక్షన్, ఫ్యాషన్ మార్కెటింగ్, మెర్కండైజింగ్, క్రాఫ్ట్ రీసెర్చ్, డాక్యుమెంటేషన్, ఇండస్ట్రీ ఇంటర్న్ షిప్, ఫైనల్ గ్రాడ్యుయేషన్ ప్రాజెక్ట్ /డిజైన్ కలెక్షన్‌లను అధ్యయనం చేస్తారు.

## కోర్సు: ఫ్యాషన్ కమ్యూనికేషన్

**మొత్తం సీట్లు:** 150
**కోర్సు కాలవ్యవధి:** నాలుగేళ్లు
**అర్హత:** 10+2
**కెరీర్ స్కోప్:** ఇదో ప్రత్యేకమైన కోర్సు. ఫ్యాషన్, లైఫ్ స్టయిల్ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్‌ను ఇందులో భాగంగా నేర్పిస్తారు. గ్రాఫిక్ డిజైన్, విజువల్ మెర్కండైజింగ్, రిటైల్ స్పేస్ డిజైన్, స్టైయిలింగ్ అండ్ ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ జర్నలిజం, పీఆర్/ఈవెంట్స్ అండ్ ఫ్యాషన్ అడ్వర్ టైజింగ్ విభాగాల్లో ఫ్యాషన్ కమ్యూనికేషన్ అభ్యర్థులు తమ కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిదుకోవచ్చు.
**కోర్సు నేచర్:** ఏ బ్రాండ్ అయినా విజయవంతం కావాలంటే.. దానికి ఏదోఒక ప్రత్యేకత ఉండాలి. భారత రిటైల్ మార్కెట్‌ను అనేక రకాల ప్రైవేట్, లగ్జరీ బ్రాండ్‌లు ముంచెత్తుతున్నాయి. ఫ్యాషన్, లైఫ్ స్టైయిల్ రంగంలో ప్రభావం చూపాలంటే.. ప్రత్యేకమైన బ్రాండ్ గుర్తింపు సాధించాలి. మొత్తం ఫ్యాషన్ బిజినెస్ వ్యవహారంలో ఫ్యాషన్ కమ్యూనికేషన్ అత్యంత కీలకంగా మారింది. గ్రాఫిక్ డిజైన్, ఫ్యాషన్ జర్నలిజం, విజువల్ మెర్కండైజింగ్, స్టైలింగ్, ఫొటోగ్రఫీ, అడ్వర్_టైజింగ్, పబ్లిక్ రిలే షన్స్, స్పేస్ డిజైన్ వంటి వాటిని కోర్సులో భాగంగా లోతుగా అధ్యయనం చేస్తారు. కోర్సులో భాగంగా విద్యార్థులో ఇండస్ట్రీ విస్తృతంగా ఇంటరాక్ట్ అవుతూ.. అన్ని అంశాలపై అవగాహన పెంచుకుంటారు. ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్స్, ఇండస్ట్రీ ప్రాజెక్ట్స్, జురీస్, ఇంటిగ్రేటెడ్ టెర్మ్ ప్రాజెక్టులు, గెస్ట్ ఫ్యాకల్టీ, ప్రముఖుల ప్రసంగాలు విద్యార్థుల నాలెడ్జ్‌ని పెంచడానికి దోహదం చేస్తాయి.

## కోర్సు: అపరల్ ప్రొడక్షన్

**మొత్తం సీట్లు:** 270
**కోర్సు కాలవ్యవధి:** నాలుగేళ్లు
**అర్హత:** 10+2(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్)
**కెరీర్ స్కోప్:** ప్రొడక్షన్, క్వాలిటీ అస్యూరెన్స్, గార్మెంట్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ప్రొడక్షన్ డెవలప్‌మెంట్, సోర్సింగ్, ప్రాజెక్ట్ అనాలసిస్, సిస్టమ్ అనాలసిస్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇంట్రానెట్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నెట్ ప్రోగ్రామింగ్, డేటాబేస్ అప్లికేషన్ నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో కెరీర్‌ను ప్రారంభించవచ్చు.
**కోర్సు నేచర్:** అపరెల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో శిక్షణ ఇచ్చేందుకు ఈ కోర్సును ఉద్దేశించారు. అపరెల్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని వినియోగిస్తూ బోధన కొనసాగిస్తారు. కోర్సులో భాగంగా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని అందించడానికి ఎక్కువగా కృషి చేస్తారు. క్లాస్‌రూం, లేబొరేట

రీ, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ద్వారా ఆల్‌రౌండ్ శిక్షణ ఇస్తారు.

## కోర్సు: మాస్టర్ ఆఫ్ డిజైన్

**కాల వ్యవధి:** రెండేళ్లు

**మొత్తం సీట్లు:** 60

**అర్హత:** బీఎస్సీ(టెక్స్‌టైల్ అండ్ క్లాథింగ్), లేదా బ్యాచిలర్ ఇన్ అప్లయిడ్ ఆర్ట్స్ (ఫ్యాషన్ డిజైన్/విజువల్ కమ్యూనికేషన్/ గ్రాఫిక్ డిజైన్/ ఇండస్ట్రియల్‌డిజైన్/ఇంటీరియర్‌డిజైన్/ మల్టీమీడియా డిజైన్/ ప్రొడక్ట్ డిజైన్/ టెక్స్‌టైల్ అండ్ అసెసరీస్, లేదా బీఆర్క్, లేదా డిజైన్ డిప్లొమా /నిఫ్ట్/ఎన్ఐడీ/ల నుంచి డిజైన్ డిప్లొమా.

**కెరీర్ స్కోప్:** ఫ్యాషన్, కార్పొరేట్ కంపెనీల్లో కీలక పోస్టులను వీరితో భర్తీచేస్తారు. ట్రెండ్‌ను అంచనా వేయడం, ఫ్యాషన్ స్టైలింగ్, డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఫ్యాషన్ బ్రాండ్స్‌లో డిజైన్ స్పేస్ అభ్యర్థులకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. ఫ్యాషన్ టీచింగ్‌లో కూడా వీరు ప్రవేశించవచ్చు. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల్లో రీసెర్చ్, డవలప్‌మెంట్‌లో కూడా వీరు కృషి చేయొచ్చు.

**కోర్సు నేచర్:** ఫ్యాషన్ నిపుణులకు ఉన్నత విద్యను అందించేందుకు ఉద్దేశించిన కోర్సు ఇది. వివిధ నేపథ్యాల నుంచి వచ్చే విద్యార్థులు భవిష్యత్‌లో ఫ్యాషన్ పరిశ్రమ అవసరాలను గుర్తిస్తారు. డిజైన్‌లో ఇది మల్టీడిసిప్లినరీ ప్రోగ్రామ్. రీసెర్చ్‌కు వీలుగా డిజైన్ స్పెషలైజేషన్‌కు ఈ కోర్సులో అవకాశం కల్పిస్తారు. ఫ్యాషన్ ఇండస్ట్రీలో ఉన్నత స్థాయి పోస్టులను నిర్వహించేందుకు వీలుగా వీరికి శిక్షణ ఇస్తారు.

## కోర్సు : మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్

**కాలవ్యవధి:** రెండేళ్లు

**మొత్తం సీట్లు:** 240

**అర్హత:** మూడేళ్ల బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమానం; నిఫ్ట్ నుంచి డిప్లొమా ఇన్ యాక్సెసరీ/ ఫ్యాషన్ డిజైన్.

**కెరీర్ స్కోప్:** ఇంటర్నేషనల్ మార్కెటింగ్, ఫ్యాషన్ మెర్కండైజింగ్, బ్రాండ్ మేనేజ్‌మెంట్, రిటైల్ బయింగ్ అండ్ గ్లోబల్ సోర్సింగ్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, విజువల్ మెర్కండైజింగ్, ఎక్స్‌పోర్ట్ మెర్కండైజింగ్, మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, ఫ్యాషన్ ఎడ్యుకేషన్, రిటైల్ టెక్నాలజీ, సప్లయి చైన్, కస్టమర్ రిలేషన్‌షిప్, అడ్వర్‌టైజింగ్ వంటి విభాగాల్లో ఫ్యాషన్ మేనేజ్‌మెంట్ అభ్య ర్థులు మంచి కెరీర్‌ను సొంతం చేసుకోవచ్చు.

**కోర్సు నేచర్:** ఫ్యాషన్ మార్కెటింగ్, మెర్కండైజింగ్, రిటైలింగ్ విభాగాల్లో మేనేజీరియల్ నిపుణులను తయారు చేసేందుకు ఈ కోర్సును రూపొందించారు. మెర్కండైజింగ్, రిటైల్ ఆపరేషన్స్, అడ్వర్‌టైజింగ్, ఫోర్‌కాస్టింగ్, ఇంటర్నేషనల్ మార్కెటింగ్, ఇంటర్నేషనల్ ట్రేడ్ ప్రాక్టీసెస్, ప్రాజెక్ట్ ఫార్ములేషన్‌లో గట్టి

శిక్షణ ఇస్తారు. క్రియేటివ్ మెర్కండైజింగ్, ఇన్నోవేటివ్ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్, డైరెక్షన్ ఆఫ్ ట్రెండ్స్, బిజినెస్ ప్రాక్టీసెస్‌పై ఫ్యాషన్ మేనేజ్‌మెంట్ అభ్యర్థులకు లోతైన అవగాహన కల్పిస్తారు. మిడిల్ మేనేజ్‌మెంట్‌లో చేరేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్ కూడా నేర్పిస్తారు.

## కోర్సు: మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ

**కాల వ్యవధి:** రెండేళ్లు

**మొత్తం సీట్లు:** 120

**అర్హత:** బీఈ/బీటెక్(టెక్స్‌టైల్స్/అపారెల్/మెకానికల్/ఇండస్ట్రియల్/ప్రొడక్షన్/ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ /ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)

**కెరీర్ స్కోప్:**

అపరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, క్వాలిటీ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ మేనేజ్ మెంట్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, కన్సల్టెన్సీల్లో ఉన్నతమైన కెరీర్ వీరి సొంతం.

**కోర్సు నేచర్:** టెక్నాలజీ, మేనేజ్‌మెంట్‌లను అనుసంధానిస్తూ కోర్సుకు రూపకల్పన చేశారు. ఈ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ సామర్థ్యాన్ని సాధిస్తారు. ఫ్యాషన్ పరిశ్రమ కోసం ముఖ్యంగా టెక్నోమేనేజర్‌లను సిద్ధం చేయడమే ఈ కోర్సు ముఖ్య ఉద్దేశం.